

ఇటీవల మృతి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు రామోజు షణ్ముఖ చారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్‌లు రంగా నర్సింహగుప్తా, పవన్‌కుమార్
-దిల్‌సుఖ్‌నగర్, ఆంధ్రజ్యోతి

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతమివ్వాలి

కొత్తపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు. న్యూనాగోల్ కాలనీ మెయిన్ రోడ్ నెం.2లో సుమారు రూ 54 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాలనీలో చేపట్టిన పనులతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ మాతృనాయక్, సిబ్బంది వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గుర్రంగూడలో 'బేటీ బచావో బేటీ పడావో'

సరూర్‌నగర్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ హయత్‌నగర్ విభాగం ఆధ్వర్యంలో 'బేటీ బచావో బేటీ పడావో' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇక్కడి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణిలు, బాలింతలు, బాలికలతో సమావేశం ఏర్పాటు చేసి పోషకాహార మాసం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో వినితాదేవి, సూపర్‌వైజర్ జ్ఞానకుమారి, జ్యోతి, వి.రజిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ చెకోలేకర్ శ్రీనివాస్ తదితరులు
-చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి

అగ్రికల్చర్ కాలనీ నూతన కార్యవర్గం

చంపాపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని అగ్రికల్చర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కాలనీ అధ్యక్షుడుగా సి. చంద్రమోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.సుబ్బారావు, కోశాధికారిగా ఎ.జితేందర్‌రెడ్డి విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు చంద్రశేఖర్‌రెడ్డి, రఘుమారెడ్డి, జగత్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

యాకుత్‌పురా మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు

సైదాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చంపాపేటలోని యాకుత్‌పురా మైనార్టీ ప్రభుత్వ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జాజ వేంకటేశ్వర్లు తెలిపారు. 5వ తరగతి, ఇంటర్మీడియట్ (సీఈసీ, హెచ్‌ఈసీ) మొదటి సంవత్సరంలో ఆడ్మిషన్లకు ఫిబ్రవరి 6 వరకు ఆన్‌లైన్‌లోనైనా లేదా నేరుగా పాఠశాలలోనైనా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 7995057906 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పోస్టర్‌ను విడుదల చేస్తున్న కార్పొరేటర్ అరుణా సురేందర్ యాదవ్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మన్సూరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నాగోల్ డివిజన్‌లోని విశాలాంధ్ర కాలనీలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌గుప్తా, పద్మారెడ్డి, రాధిక, మనోహర్‌కుమార్, సంగారెడ్డి, యాదగిరి, రాముగౌడ్, మనోజ్, అమర్ పాల్గొన్నారు.

సైదాబాద్: పేదలకు కేంద్ర ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కల్పిస్తుందని నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ తెలిపారు. మంగళవారం సింగరేణి కాలనీలో ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, యాత్ర కన్వీనర్ నిరంజన్‌యాదవ్ డివిజన్ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను చార్మినార్-1 డిప్యూటీ ఐవోఎస్, బహదూర్‌పుర, బండ్లగూడ మండలాల డిప్యూటీ డీఈవో ఖాజా ముక్రంకు అందజేస్తున్న జీహెచ్‌ఎం అధ్యక్షుడు ఎం.ఎ.మొయిద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌సింగ్, దారుషిఫా ప్రభుత్వ అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందడి వెంకట్‌రెడ్డి తదితరులు - చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మన్సూరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపులో భాగంగా మన్సూరాబాద్ ఫీడర్, వాంబే కాలనీల ఫీడర్ల పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హయత్‌నగర్ ఏడీఈ యుగేందర్ తెలిపారు. మన్సూరాబాద్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు, వాంబే కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ ఉండదన్నారు.

సైదాబాద్: 11కేవీ ఆనంద్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, ఏసీపీ ఆఫీస్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 వరకు, పల్లవ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు, జడ్జస్ కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ హన్మంతరెడ్డి తెలిపారు.

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ సబ్‌స్టేషన్, ఉమర్‌ఖాన్‌గూడ ఫీడర్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ వినోద్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అనాజ్‌పూర్, గాయత్రినగర్, లక్ష్మీనగర్, గుంతపల్లి, మజీద్‌పూర్‌లో, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తొర్రూర్, మునగనూర్, సప్తగిరికాలనీ, కొహెడ గ్రామాల్లో విద్యుత్ ఉండదని అన్నారు.

వనస్థలిపురం: బుధవారం ఉదయం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, గేట్‌వే కాలనీ, ఫేస్-4, ఎల్‌ఐజీ, హెచ్‌ఐజీ, సీబీఐ కాలనీలు, వనస్థలిపురం ఫేస్-4, టీవీ కాలనీ, టెలిఫోన్ క్వార్టర్స్‌లలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ ఉండదని ఏడీఇ రాంచందర్ తెలిపారు.

'మార్నింగ్ వాక్'కు 37 ఏళ్లు

● కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టిన సుధీర్‌రెడ్డి ● మంగళవారం హకీమాబాద్, ఆగమయ్యనగర్‌లలో..



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు తాను కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు ప్రారంభించిన మార్నింగ్ వాక్ కార్యక్రమం మంగళవారంతో 37 ఏళ్లకు చేరుకుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మన్సూరాబాద్ డివిజన్‌లోని హకీమాబాద్, ఆగమయ్యనగర్ కాలనీల్లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంగళవారం తెల్లవారు జామున మార్నింగ్ వాక్ నిర్వహించారు. కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లో ప్రెజర్ మంచినీటి సరఫరాతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు తాను 1987 జనవరి 23న ఉదయం 4.30 గంటలకు అధికారులను తీసుకెళ్లి మార్నింగ్ వాక్ చేస్తూ క్షేత్రస్థాయిలో సదరు సమస్యను పరిశీలించామన్నారు. అప్పటి నుంచి నేటి వరకు మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాగా, మంగళవారం నిర్వహించిన మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యేకు హకీమాబాద్ వాసులు తమ సమస్యలను వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని, అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ మాజీ ఛైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి అధికారులందరు హాజరవ్వాల్సిందే

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాల్సిందేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. హయత్‌నగర్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్, ఎంపీటీసీలు పలు సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో సభలో ప్రస్తావించారు. అదే విధంగా ప్రతి సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్పీటీసీ బింగి దేవదాసుగౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌దత్తు, ఎంపీడీవో మమతాబాయ్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడతాం

చాడ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పేదలకు పక్కా ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాడుతామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. పేదలకు సీపీఐ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీ ఫేజ్-3లో భూపోరాటం ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాత్రి బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చాడ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సీఎం అయ్యాక రాష్ట్రం దోపిడి, పెట్టుబడిదారుల చేతిలోకి వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ అహంభావానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్‌రెడ్డి మట్లాడుతూ.. భూధాన భూములు అన్యాక్రాంతం కాకుండా సీపీఐ కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సీపీఐ కార్యదర్శివర్గ సభ్యుడు ఈటీ నర్సింహ, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, రత్నాకర్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



హయత్‌నగర్‌లో నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి



సుభాష్‌చంద్రబోస్ కాలనీలో నేతాజీకి నివాళులర్పిస్తున్న మంద జయన్న, కాలనీ ప్రతినిధులు తదితరులు

హయత్‌నగర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్‌లోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాస్ చంద్రబోస్ 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి యువజన సంఘం నాయకులు ఊర యోగి, కేశవులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

చంపాపేట: హస్తినాపురం డివిజన్‌లోని సుభాష్‌చంద్రబోస్ కాలనీలో మంగళవారం మంద జయన్న ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రమేష్, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలోని శ్రీలక్ష్మీ వైట్ హౌస్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ జువెలరీ షాపింగ్ కాంప్లెక్స్‌లో రాముడి పూజలో పాల్గొన్న షాపింగ్ కాంప్లెక్స్ అధ్యక్షుడు పెద్ది జగదీష్, ప్రధాన కార్యదర్శి తడక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌కేపురం వాసవీకాలనీలోని అష్టలక్ష్మి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక మాజీ కార్పొరేటర్ దేప సురేఖ పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



గడ్డిఅన్నారంలోని భక్త హనుమాన్ దేవాలయంలో శ్రీసీతారాముల వారికి ప్రత్యేక పూజల అనంతరం పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు



అయోధ్యలో ప్రాణ ప్రతిష్ఠ అనంతరం బాలరాముడిని దర్శించుకున్న బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి

సికింద్రాబాద్, తిరుపతి మార్గంలో ప్రత్యేక రైళ్లు

సికింద్రాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ మార్గంలో నాలుగు ప్రత్యేక రైలు సర్వీసులు నడపనున్నట్టు దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-తిరుపతి స్పెషల్ (రైల్ నెంబర్: 07041) సికింద్రాబాద్ నుంచి ఈనెల 25వ తేదీ రాత్రి 8.00 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9.00 గంటలకు తిరుపతి చేరుతుంది. తిరుపతి-సికింద్రాబాద్ స్పెషల్ (రైల్ నెంబర్: 07042) తిరుపతి నుంచి ఈనెల 26వ తేదీ రాత్రి 7.50 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది. సికింద్రాబాద్-తిరుపతి స్పెషల్ (రైల్ నెంబర్: 02764) సికింద్రాబాద్ నుంచి ఈనెల 27వ తేదీ సాయంత్రం 6.40 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 6.45 గంటలకు తిరుపతి చేరుతుంది. తిరుపతి- సికింద్రాబాద్ స్పెషల్ (రైల్ నెంబర్: 02763) తిరుపతి నుంచి ఈనెల 28వ తేదీ సాయంత్రం 5.15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5.55 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.

'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్‌కు మీడియా ప్రతిభా పురస్కారం



షేక్ అన్సారీకి పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ శేషశయనారెడ్డి

చిక్కడపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ న్యూస్‌ఛానల్ 'ఏబీఎన్ ఆంధ్రజ్యోతి' వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్ షేక్ అన్సారీకి మీడియా ప్రతిభా పురస్కారాన్ని ప్రదానం చేశారు. జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి త్యాగరాయగానసభలో సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి అన్సారీకి పురస్కారం ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీడియాలో నాణ్యమైన ప్రసారాలకు తెరవెనుక పని చేసే వారి సమష్టి కృషి కారణమన్నారు. కళాపోషకుడు రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించిన సభలో బి. నరసింహారావు, కే.విజయలక్ష్మి, రవికుమార్, కుసుమభోగరాజు పాల్గొనగా, సంస్థ ఛైర్మన్ గుదిబండ వెంకటరెడ్డి స్వాగతం పలికారు.



న్యూఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన మల్లు రవిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీపీసీసీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్
- చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి

108 ఈఎంఆర్‌ఐలో ఉద్యోగ అవకాశాలు

హయత్‌నగర్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 108 ఈఎంఆర్‌ఐలో ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రోగాం అధికారి వసంత్ ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తుదారులు బీటెక్ పూర్తి చేసి పాసై ఉండాలని, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్‌గా 1 సంవత్సర అనుభవం ఉండాలన్నారు. అభ్యర్థులు ఇంటర్వ్యూ కోసం గుండ్లపోచంపల్లి దేవరయంజాల్‌లోని ఈఎంఆర్ఐ కార్యాలయానికి రావాలని కోరారు. ఈనెల 25 వరకు కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు.



శ్రీరామిడి కళావతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

శ్రీరామిడి కళావతి వర్ధంతి

వనస్థలిపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామిడి రాంరెడ్డి మాతృమూర్తి శ్రీరామిడి కళావతి వర్ధంతి జరిగింది. కళావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన తల్లి కళావతి జ్ఞాపకార్థం శ్రీరామిడి రాంరెడ్డి తన స్వంత నిధులతో తిరుమల నగర్ ఫేస్-3లో నిర్మించిన శ్రీరామిడి కళావతి కమ్యూనిటీ హాల్‌ను శ్రీరామిడి ప్రతాప్ రెడ్డి, 26వ డివిజన్ కార్పొరేటర్ శ్రీరామిడి కవిత రాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శ్రీరామిడి కళావతి సేవలు మరువలేనివన్నారు. తన తల్లి ఆశయ సాధన కోసం శ్రీరామిడి రాంరెడ్డి చేస్తున్న సేవలభినందనీయమనీ కొనియాడారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పుల్లారెడ్డి, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మలక్‌పేట కాంగ్రెస్ ఇన్‌చార్జి షేక్ అక్బర్

పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం

● మలక్‌పేట పార్టీ ఇన్‌చార్జి షేక్ అక్బర్

చాదర్‌ఘాట్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మలక్‌పేట నియోజకవర్గంలో కేవలం 30 రోజులు ఎన్నికల ప్రచారం నిర్వహించి 30వేల ఓట్లు పొందానని, ఇదంతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఐక్యత, సమిష్టి కృషికి నిదర్శనమని మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి షేక్ అక్బర్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం సందర్భంగా మూసారాంబాగ్‌లోని రజక సంఘం భవనంలో జరిగిన మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనిచేసే కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా నిలుస్తానన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు మలక్‌పేటలో 200మంది కార్యకర్తలను సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వీఎన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశ్వాక్, జాఫర్, ముప్పిడి ధన్వంత్, ధర్మేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

సీనియర్ నాయకులు దూరం..

మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ల అధ్యక్షులకు కనీస సమాచారం ఇవ్వకుండా నిర్వహించడంతో చాలా మంది సమావేశానికి వెళ్లకుండా దూరంగా ఉన్నారు. కొంతమందికి కనీసం సమాచారం ఇవ్వకపోవగా మరి కొందరికి సమావేశం ప్రారంభానికి కొద్ది గంటల ముందు ఫోన్ చేసి ఆహ్వానించినట్లు సమాచారం.



రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన బొక్క నర్సింహారెడ్డిని మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి, ఎం.ప్రభాకర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు
- సరూర్‌నగర్, ఆంధ్రజ్యోతి.

నేడు కన్స్యూమర్ గ్రీవెన్స్ సమావేశం

మన్సూరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల పరిష్కారానికి కన్స్యూమర్ గ్రీవెన్స్ సమావేశాన్ని బుధవారం ఆటోనగర్‌లోని ఏడీఈ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ సరూర్‌నగర్ డీఈ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే సమావేశానికి విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక(సీజీఆర్‌ఎఫ్) ఛైర్‌పర్సన్, టెక్నికల్, ఫైనాన్స్‌విభాగం, వినియోగదారుల వ్యవహారాల ప్రతినిధులు హాజరవుతారన్నారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళాసేవాదళ్ కార్యదర్శిగా వీరమణి

ఓల్డ్‌మలక్‌పేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళాసేవాదళ్ కార్యదర్శిగా మలక్‌పేటకు చెందిన బుగుడాల వీరమణి నియమితులయ్యారు. మంగళవారం గాంధీభవన్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ మహిళాసేవాదళ్ విభాగం అధ్యక్షురాలు భవానిత్రివేది చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనావాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ సలహాదారుడిగా డాక్టర్ వీజేఈ క్యారోలీస్

చాదర్‌ఘాట్. జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ సలహాదారులుగా టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వీజేఈ క్యారోలీస్‌ను నియమిస్తూ సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎండీ ముజాహిద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రెండు దశాబ్దాల అనుభవంతో ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహించగలనని క్యారోలీస్ తెలిపారు. దేశవ్యాప్తంగా మానవ హక్కులు, విద్యార్థుల విద్యా హక్కుల కోసం కృషి చేస్తానన్నారు.

కర సేవకులకు సత్కారం



కర సేవకులను సన్మానిస్తున్న శివాంజనేయ మందిరం కమిటీ, సనాతన హిందూ సేవాసంఘ్ సభ్యులు

సైదాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 1992లో అయోధ్యకు తరలివెళ్లి కరసేవలో పాల్గొన్న సైదాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన కరసేవకులను సోమవారం సైదాబాద్‌లో శివాంజనేయ మందిరం కమిటీ, సనాతన హిందూ సేవా సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆత్మహుతిదళ ఇన్‌చార్జిగా వ్యవహరించిన సుభాష్‌చందర్జీతో పాటు బాల కృష్ణగౌడ్, రాంరెడ్డి, శ్రీనివాస్‌చందర్జీ, జయపాల్‌రెడ్డి, నరసింహ, సహదేవ్‌యాదవ్‌తో పాటు మొత్తం 30 మంది కరసేవకులను సత్కరించారు.